# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**– డీజీపీ శివధర్ రెడ్డి**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం చంద్ర గార్డెన్ లో పోలీసు శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి . జి.పి) శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న ఆరైవ్ అలైవ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలలో ట్రాఫిక్ నిబంధనల పై, రోడ్డు భద్రత నియమాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడటమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఒక ఉ ద్యమంలాగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక్క రోడ్డు రవాణా శాఖ, పోలీసు శాఖ మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి రోడ్డు భద్రత నియమాల పై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించి విజయవంతం చేయాలని డి.జి. పి పిలుపునిచ్చారు. గత సంవత్సరం రాష్ట్రంలో 800 మంది హత్యలకు గురై ప్రాణాలు కోల్పోతే, అంతకు పది రెట్లు దాదాపు 7500 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారు. వీటిలో ముఖ్యంగా 70 శాతం మంది ద్విచక్ర వాహనదారులు అలాగే 30 శాతం మంది కాలినడకన పోయేవారు ఎక్కువగా ఉన్నారుని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నవారు ఎక్కువగా 10-15 సంవత్సరాల నుండి 45-50 సంవత్సరాల వయసు గలవారు ఎక్కువగా ఉన్నారని, వీరంతా వారి కుటుంబాలకు ఆధారమైనటువంటి వారని, అలాగే దేశానికి ఎంతో విలువైన సంపద అని, వారిని రోడ్డు ప్రమాదాలలో కోల్పోవడం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కావడమే కాకుండా, దేశానికి కూడా ఎంతో నష్టం అని డి.జి.పి ఆవేదన వ్యయం చేశారు. ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించి స్ట్రాప్ బిగించుకోవాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ను తూచా తప్పకుండా వేసుకోవాలని అన్నారు, లేని పక్షంలో ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకొవని, ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ మితిమీరిన వేగాన్ని నివారిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడిపి తమ ప్రాణాలనే కాకుండా తమ తోటి వారి ప్రాణాలను కూడా కాపాడే విధంగా బాధ్యతతో మెలగాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు వారి తల్లితండ్రులకు, స్నేహితులకు, బంధువులకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ వేసుకోవాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ వేసుకోవాలని గుర్తుచేయాలని అన్నారు. 18 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలు, విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో వాహనాలను నడపరాదని, 18 ఏళ్లు నిండిన తరువాత లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేవాడు, వెనుక కూర్చునే వాడు, చిన్న పిల్లలు అందరూ హెల్మెట్ కచ్చితంగా ధరించి సురక్షితంగా ప్రయాణించి వారి గమ్యస్థానానికి చేరుకోవాలని డి.జి.పి అన్నారు. భారీ వాహనాలు నడిపే లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ముఖ్యంగా రహదారులపై వెళ్లేటప్పుడు భారీ వాహనాలు ఎడమవైపు నడపాలని అన్నారు. రాత్రి వేళల్లో హెడ్లైట్ల వెలుతురును తగ్గించాలని, ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలగకుండా లైట్ ఫోకస్ తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పల్లెల నుండి పట్టణాల దాకా విస్తృతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు పెట్టి పల్లె ప్రజలకు రోడ్డు భద్రత నియమాలమీద అవగాహన కల్పించాలని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మహబూబ్ నగర్ జిల్లాలో కూడా జాతీయ రహదారులు ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 167, మీద ఎక్కువ వాహనాల రద్దీ ఉ ండటం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని డిజిపి తెలిపారు. వీటిని నివారించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా అధికార యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందని దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరినట్టు, జడ్చర్ల పట్టణంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను, ఒక రూరల్ పోలీస్ స్టేషన్ను, ఒక మహిళా పోలీస్ స్టేషన్, ఒక సిసిఎస్ పోలీస్ స్టేషన్లను కూడా మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డి .జి.పి అన్నారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ, రవాణా శాఖ వారు రూపొందించిన పోస్టర్ ను, స్టిక్కర్లను ఆవిష్కరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ, రవాణ శాఖ, విద్యాశాఖ జిల్లా యంత్రాంగం అలాగే ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని జడ్చర్ల పట్టణంలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిబంధనలను అతిక్రమించి ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అందుకే ప్రజలకు, ముఖ్యంగా తన పార్టీ కార్యకర్తలకు, యువతకు, రోడ్డు భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలనే విషయాని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. తల్లిదండ్రులు వారి మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ముఖ్యంగా జడ్చర్ల గుండా ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 167, జాతీయ రహదారులు ఉన్నందున ఎక్కువ వాహనాల రద్దీ ఉన్నదని, ట్రాఫిక్ జామ్ తరచూ జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జడ్చర్ల లో ఒక బైపాస్ రోడ్డు ను త్వరలోనే నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి గారిని జడ్చర్లలో ఒక రూరల్ పోలీస్ స్టేషన్ ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్ ఐపిఎస్ కొలువులు సాధించాలని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సైడ్ బోర్డులను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం, అలాగే అరైవ్ అలైవ్ రోడ్డు



భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై, కారు నడిపే వారు సీటు బెల్ట్ వేసుకోవడం పై, మితిమీరిన వేగం నివారణపై, మందు తాగి వాహనాలను నడపవొద్దనే నినాదాలతో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వారి ప్రాణాలను కాపాడుకొని సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. జోగులాంబ జోన్ డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ దేశంలో హత్యల వల్ల జరిగే మరణాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ప్రజలు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అలాగే ఇతరులకు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించేటట్టు అవగాహన అవగాహన కల్పించి ప్రోత్సహించాలని డిఐజి తెలిపారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ జిల్లాలో రహదారులపై ఇప్పటిదాకా 26 బ్లాక్ స్పాట్లను గుర్తించామని అన్నారు. ఈ ప్రాంతాల్లో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున అక్కడ సైన్ బోర్డులను బారికేట్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డి .జి.పి. శివధర్ రెడ్డి, జోగులాంబ జోన్ డి.ఐ.జి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి, తో కలిసి జిల్లా పోలీసు శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాని ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినులు పెద్దఎత్తున పాల్గొని, సాంస్కృతిక నృత్యాలు, ఆటలు పాటలు పాడి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన కలిగించారు. చివరగా 29 సంవత్సరాలుగా డ్రైవింగ్ వృత్తిలో ఉండి ఒక్క ప్రమాదం కూడ లేకూడా బస్ లను నడిపిన ఇద్దరు ఆర్. టి.సి బస్ డ్రైవర్లను డి. జి. పి సన్మానించి ప్రశంస పత్రాన్ని అందించారు. అలాగే రోడ్డు భద్రత అవగాహన మీద ఉత్తమ చిత్రలేఖనం చేసిన పాఠశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఆర్. టి . సి రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కె.పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్ లు, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టెంట్ హౌస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటు





కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు ఎన్నికల్లో అధ్యక్షులుగా తాటిపాముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా గంగుల రాజ్ కుమార్ ఆడిటర్ గా భారతాల వెంకటరమణ ఉపాధ్యక్షులుగా గూడూరి రాజేశం సహాయ కార్యదర్శిగా పేర్ల చందు స్వామి లను అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో టెంట్ హౌస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎనుగందుల ప్రసాద్ గౌరవ సలహాదారుగా కటకం జ్ఞానేశ్వర్ ఎక్కల దేవి పరంధాం వేముల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బొప్పాపూర్ సర్పంచ్ భాను ప్రసాద్



సిద్దిపేట, ఏప్రిల్ 16 (వుదయం): సిద్దిపేటలో కొనసాగుతున్న విద్యుత్ కార్మికుల సమ్మెకు బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ సంఘీభావం తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాంటి కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, వారి హక్కులను కాపాడటం ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల సమ్మెకు మద్దతుగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా సంఘీభావం ప్రకటించారు. సమస్యలు త్వరగా పరిష్కారమై, విద్యుత్ సేవలు సాధారణ స్థితికి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ సుధాకర్, విద్యుత్ కార్మికులు ఉన్నారు.

## బతుకమ్మలతో విద్యుత్ కార్మికుల వినూత్న నిరసన తొమ్మిదో రోజుకు చేరిన సమ్మె

- గజ్వేల్ డివిజన్ ఆఫీస్ ముందు ధర్నా
- హామీలు నెరవేర్చి మా కుటుంబాల్లో వెలుగులు నింపాలి
- జేఏసీ చైర్మన్ సిరినేని భూపతి రాజు



గజ్వేల్, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టిన సమ్మె గురువారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా గజ్వేల్ డివిజన్ కార్యాలయం ముందు కార్మికులు బతుకమ్మలతో వినూత్నంగా నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో టీవీఏఈ జేఏసీ డివిజన్ చైర్మన్ సిరినేని భూపతి రాజు పాల్గొని ప్రసంగించారు. కార్మికుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మరియు విద్యుత్ సంస్థలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్సీ రూల్స్ వర్తింపజేయాలని, వారి విద్యా అర్హతలను బట్టి వెంటనే కన్వర్షన్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. గతంలో సంస్థలో విలీనం చేసుకున్న వారిని ఏ విధంగా రెగ్యులర్ చేశారో, ఇప్పుడున్న వారిని కూడా అదే పద్ధతిలో క్రమబద్ధీకరించాలన్నారు. పీస్ రేట్ వర్కర్లకు జీవో నెంబర్ 11 ప్రకారం 30 రోజుల పనిదినాల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్మాండ్ వర్కర్లను తక్షణమే విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చాలి. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి తమ పాదయాత్రల్లో విద్యుత్ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారని భూపతి రాజు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆపేది లేదని, సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ కన్వీనర్ వై. శ్రీధర్, వైస్ చైర్మన్ దూలం యాదగిరి గౌడ్, ఖలీల్ పాషా, కో-కన్వీనర్లు చంద్రం యాదవ్, స్వామి, కోశాధికారి కుంట కిషన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ్ల శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ శ్రావణ్ రెడ్డి, జంగిర్, బుచ్చిరెడ్డి, బాలకిషన్, జిల్లా నాయకులు రాజేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, లక్ష్మణ్, రమేష్ గౌడ్, గిరి యాదవ్, అమీర్ మరియు మహిళా కార్మికులు అశ్విని, ప్రియాంక, స్వప్న, సుమలత, మంగ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరం చేస్తే శిక్ష తప్పదు...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్
- ఈ సంవత్సరం 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు
- నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి లను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన ఎస్పీ



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ శ్రీ అశోక్ కుమార్ సూచించారు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలు రామకృష్ణ రావు ప్రణయ్ రాజేష్ లను అభినదించి శాలువతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలక పాత్రని పోలీసు అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియమన్నారు పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు పోక్సో హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు గడిచిన రెండు నెలల్లో 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు.

## నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

**– జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పని చేయాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ముఖ్యంగా పోక్సో గ్రేవ్ నాన్-గ్రేవ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు.

మహిళలు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు అలాగే జిల్లాల రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు వేసవి లో జరిగే దొంగతనాల నివారణకు పగలు రాత్రి పెట్రోలింగ్ ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం నేరాలను నియంత్రించడం సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ఇటీవల జరిగిన శ్రీరామనవమి రంజాన్ హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు రానున్న బక్రీద్ హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సందర్భంగా విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు.

ఈ సమావేశంలో ఎస్బి డిఎస్పీ వెంకటరమణ సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ జగిత్యాల మెట్ పల్లి డిఎస్పి లు రఘు చందర్ రాములు ఇన్స్పెక్టర్లు ఎస్ఐ లు పాల్గొన్నారు.

## వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి.**



వికారాబాద్: 16-04-26(వుదయం జిల్లా ప్రతినిధి): జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి జిల్లా ప్రజలకు వేసవి ఎండల తో వడదెబ్బ నుండి రక్షించుకొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ప్రస్తుతం వేసవి తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్ననందున ఉదయం 10 గంటలు దాటిందంటే భానుడు భగభగ మండిపోతు ,వేడి మరియు వడగాలుల నుండి రక్షించుకోకుండా ఏమాత్రం అలసత్వం వహించిన ఆసుపత్రి పాలు కావడం లేదా ప్రాణాంతక స్థితి కల్గుతుందని జిల్లా వైద్యాధికారి తెలిపారు .కాబట్టి ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుండి వడగాలుల నుండి రక్షించుకొనుటకు తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఏప్రిల్ నెలలోనే ఎండల తీవ్రత ఈ విధంగా ఉంటే మే నెల నాటికి మరింత పెరిగి తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యాధికారి తెలిపారు. అందుకు గాను ప్రతి ఒక్కరు వడగాలుల నుండి ఎండ వేడిమి నుండి రక్షించుకోవడం, తగు జాగ్రత్తలు పాటిస్తూ తమను తాము రక్షించుకోవడం అత్యంత అవసరమని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా వైద్యాధికారి ప్రతిరోజు క్రమం తప్పకుండా రోజుకు కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తాగాలని నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణము తేలికైన కాటన్ దుస్తులు ధరించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ,శు భ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మిత భోజనం చేయాలని, ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలని ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలని బయట తిరిగి వచ్చిన వెంటనే కొద్దిసేపు నీడలో కూర్చోవాలని. దీంతో శరీరం చల్లబడడంతో పాటు శరీరంలోని అవయవాలు కూడా చల్లబడుతాయని తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఎండలో తిరిగిన వారు కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు నీడలో సేద తీరిన తర్వాత నే స్వచ్ఛమైన నీరు తాగాలని, బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలనీ, సూర్య రష్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లరాదని ఒకవేళ వెళ్లాల్సి వస్తే టోపీ, స్కార్ఫ్ వంటివి వాడాలని వదులైన కాటన్ దుస్తులు ధరించాలని బయటకు వెళ్లినప్పుడు వెంట త్రాగునీటి వాటర్ బాటిల్ తీసుకొని వెళ్ళాలని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ వేడిమి ఎక్కువగా ఉండడం వల్ల కబయటకు వెళ్లకపోవడమే మంచిదని ఆమె సూచించారు. రోడ్లమీద లభించే చల్లని రంగు పానీయాలు తాగరాదని, మాంసాహారం తగ్గించాలని మద్యం సేవించరాదని, నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదని వైద్యాధికారిశుచించారు. వడదెబ్బ కు గురి అయిన వ్యక్తికి చేయాల్సిన ప్రతిమ చికిత్సల గురించి ఆమె తెలియజేస్తూ వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలని చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలని ,శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు ఆ విధంగా చేస్తూ ఉండాలని ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా భాదుతుడిని ఉంచాలని, ఉప్పు కలిపిన మజ్జిగ కానీ లేదా రూరల్ రీహైడ్రేషన్ ద్రావణం త్రాగించాలని, వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని, వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే తరలించాలని వేసవి తీవ్రత తో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా ప్రజలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టండి... ప్రజల ఇబ్బందులను తొలగించండి...

- 25 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు...
- రోడ్డు అభివృద్ధి చేసుకోకపోవడం అధికారులు నిర్లక్ష్యమా? ప్రజలకు ఇది శాపమా?
- మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) తహసీల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గంజ్ చౌరస్తా రోడ్డు రోటరీ పార్కు పక్క సంది రోడ్లలో నిత్యం వేల మంది ప్రజలు నడుస్తున్న రోడ్లు జగిత్యాల జిల్లా ఏర్పడ్డ కూడ పట్టణ నడి బొడ్డున ఉన్న రోడ్లు గత 25 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లే జగిత్యాల మున్సిపాలిటీ వందల కోట్లు అభివృద్ధి చేస్తున్నామని ప్రజా ప్రతినిధులు అధికారులు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది.

కానీ వందల కోట్ల రూపాయల అభివృద్ధిలో ఈ రోడ్లు అభివృద్ధి చేసుకోక పోవడం "అధికారుల నిర్లక్ష్యమా..?" "ప్రజలకు ఇది శాపమా..?" అర్థం కాని అగమ్య గోచర పరిస్థితి నెలకొంది గతంలో ఈ రోడ్డు గురించి గత కలెక్టర్లకు ఇచ్చిన ప్రస్తుతం ఉన్న కలెక్టర్కు ఎన్నో సార్లు దరఖాస్తులు ఇచ్చిన సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

గతంలో కలెక్టర్ కు దరఖాస్తులు ఇచ్చినపుడు స్థానిక సంస్థల కలెక్టర్ బియస్ లత మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఇచ్చిన దరఖాస్తును పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి తగు చర్య తీసుకొని నివేదిక సమర్పించాలని 28 6 2025 న కమీషనర్ పంపినారు తిరిగి 5 12 2025 న అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు రాజాగౌడ్ కూడ మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఇచ్చిన దరఖాస్తుకు విచారణ జరిపి నివేదిక సమర్పించాలని 10 12 2026 న కమిషనర్ కు పంపగా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో మళ్ళీ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

కలెక్టర్ ఒక్కసారి ఈ రోడ్లను స్వయంగా పరిశీలించినట్లయితే ప్రజలు దుకాణ దారులు పడుతున్న (దుబ్బ ధూళి కంకర రాళ్లతో) ఇబ్బందులు మీకు తెలుస్తాయి.

ప్రజలు ఈ రోడ్ల మీద బండ్లు నడుపలేక సందులు వెతుక్కోని వెళ్ళే పరిస్థితి ఇప్పటికైనా వందల కోట్ల ఖర్చులో కేవలం రోడ్డుకు 15 లక్షలు వేసుకున్న 45 లక్షల రూపాయలతొ రోడ్లు వేసుకోవచ్చు అను నిత్యం గ్రామాల నుండి వేరే జిల్లాల నుండి షాపింగ్ కు ఇతరత్రా పనులకు వేలాది మంది వస్తూ ఈ రోడ్ల గుండానే ప్రయాణిస్తుంటారు.

ఈ రోడ్లను చూస్తే మన పట్టణ పరిస్థితి అభివృద్ధి అనేది కళ్ళకు కట్టినట్లు కనపడుతుంది వందల కోట్లతో పట్టణ అభివృద్ధి చేస్తున్నానని చెపుతున్న మాటల్లో కూడ ఈ రోడ్డు లేక పోవడం చాల భాదాకరం ఇప్పటికైనా ఈ రోడ్లకు ఇరుప్రక్కల ఉన్న డ్రైనేజీ నిర్మాణం ఈ రోడ్లు కేవలం సీసీ రోడ్లు మాత్రమే వేయాలని జగిత్యాల పట్టణ ప్రజలందరి పక్షాన మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు.

ఈ ఏరియాలు అన్నీ కమర్షియల్ ఏరియాలు మున్సిపాలిటికి ఆదాయం (పన్నుల) ద్వారా చెల్లించిన అభివృద్ధికి నోచుకోక పోవడంతో ప్రజలు కూడ స్వయంగా వచ్చి దరఖాస్తులు ఇచ్చే పరిస్థితి నెలకొంది అంటే సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకొని మానవతాదృక్పదంతో ఆలోచించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలందరి పక్షాన మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత

- అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయని అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం మొబైల్ ఫోన్ వినియోగం చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్ సైన్ బోర్డులు ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.

# మృతురాలికి భగవంతుడు శాంతి ప్రసాదించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- ఖుతుబొద్దీన్ పాషా అజీమ్ లకు పరామర్శ



మెట్ పల్లి ఏప్రిల్ 16 (వుదయం విలేఖరి) ఇటీవల మరణించిన మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా అజీమ్ ల తల్లి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు గురువారం కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి అజీమ్ లను పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శ లో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి కౌన్సిలర్ పురుషోత్తం మాజీ కౌన్సిలర్ కిషోర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ పన్నాల మాధవ రెడ్డి పూదరి సుధాకర్ గౌడ్ విష్ణు వర్దన్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి మొరపు తేజ చిరంజీవి ఫరూక్ బెగ్ జియా ఉల్ హక్ మురళి వేముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సందర్శన

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి సందర్శించి రైతులతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా ఇంకా కొనికొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోలు చేసిన మొక్కజొన్న సంచులను త్వరగా లోడింగ్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంట ను ప్రభుత్వం ప్రకటించిన 2400 రూపాయల మద్దతు ధరలకు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం



గద్వాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి): గద్వాల్ లోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం తెలంగాణ ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. దోస్త్ (DOST) ద్వారా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందదలచిన విద్యార్థులకు ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పూర్తిగా ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలని, అలాగే 10వ తరగతి మెమోలోని పేరు మరియు ఆధార్ కార్డులోని పేరు మధ్య ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్కు సంబంధించిన వివరాల కోసం దోస్త్ కో ఆర్డినేటర్ పి. సురేష్ బాబును 9052250692 నంబర్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజులపాటు అగ్నిమాపక అమరవీరుల స్మారక వారోత్సవాలు నిర్వహిస్తారు ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం ఆవరణలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సైదులు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సహకారంతో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ రక్తదానం పట్ల ఏలాంటి అపోహలు అనుమానాలు అక్కరలేదని ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు.

అలాగే అగ్నిప్రమాదాలు ఇతర విపత్తులు సంభావించిన సందర్భంలో క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకొని ఆస్తులు ప్రాణాలు కాపాడడంలో ముందుండేది అగ్నిమాపక సిబ్బందిదే ప్రధానపాత్ర అనీ వారిని ముందుకు నడిపించే అధికారులే అసలైన రియల్ హీరోస్ అన్నారు అనంతరం అగ్నిమాపక శాఖలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు ఈ రక్తదాన శిభిరంలో జిల్లా అధికారి సైదులు తో పాటుగా 23 మంది అగ్నిమాపక అధికారులు సిబ్బంది రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సైదులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ కొమురవెల్లి వేణుగోపాల్ జగిత్యాల ధర్మపురి అగ్నిమాపక కేంద్రం అధికారులు కృష్ణ కాంత్ శ్రీకాంత్ సంబంధిత శాఖ ఉద్యోగులు సిబ్బంది బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాణి సిబ్బంది పాల్గొన్నారు.


# ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం...



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని వివిధ కళాశాలలో ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆత్మహత్యలు ఆణిముత్యాలు గుంటుక హర్షిని 989/1000 కొప్పుల లక్ష్య 468/470 పిస్క వన్షిత 464/470 కటుకం రిశ్వంత్ 463/470 మార్కులు సాధించిన శుభ సందర్భంగా మన్నెగూడెం కోరుట్ల పద్మశాలి సంఘం తరపున గురువారం అభినందనలు తెలిపి చిరు సన్మానం చేశారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకొని జీవితంలో స్థిరపడాలని విద్యార్థులను దీవించారు ఈ కార్యక్రమంలో మన్నే గూడెం కోరుట్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు కటుకం మురళి ప్రధాన కార్యదర్శి గోనే శ్రీహరి సుదర్శన్ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత కొడిమ్యాల మండలంలో గల పలు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మిల్లర్లకు పలు సూచనలు చేశారు ముఖ్యంగా 2025-26 ఖరీఫ్ సీజన్కు సంబంధించిన సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) సరఫరాలను వేగవంతం చేయాలని ఆదేశించారు ప్రభుత్వానికి సమయానికి బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని పెండింగ్ ఉన్న సరఫరాలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు మిల్లర్లు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు జిల్లా సివిల్ సప్లైస్ అధికారి జితేందర్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలతో ప్రజలకు లబ్ది

- రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు గురువారం జగిత్యాల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు రైతు భరోసా రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మహిళలకు రుణాలు కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు మహాలక్ష్మి పథకం సన్న బియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు మండలాల్లో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు విద్య వైద్యం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో 'కళాజాత' కళాకారుల బృందం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్ బి నరేష్ తహసీల్దార్ హకిమ్ ఎంపీడీవో రమాదేవి స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ

- సమతుల్య ఆహారంతో భవిష్యత్తులో సర్వరోగ నివారణ
- మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) మహిళలు గర్భిణిలు కిశోర బాలికలు చిన్నారులకు పోషకాలు ఉన్న సమతుల్య ఆహారం అందిస్తేనే భవిష్యత్తులో సర్వ రోగాలు దరి చేరవని ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ భీముని దుబ్బ 1 అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషక పక్వాడ కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలు బాలింతలు 0-6 సంవత్సరాల పిల్లలు తీసుకోవాల్సిన ఆహారంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వడ కార్యక్రమంలో భాగంగా గురువారం కోరుట్ల పట్టణ భీమునిదుబ్బ 1 అంగన్వాడి కేంద్రంలో పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ పై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు పోషకాహారం వల్ల కలిగే ఆరోగ్యం గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నమన్నారు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తు బరువు చూసి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకుని సప్లిమెంటరీ పోషకాహార నిపుణులు అవగాహన కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరుపి పోషకాహర ఆహారం అనుభవించడానికి పిల్లలు గర్భిణీలు బాలింతలు కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు జంక్ ఫుడ్ తినకుండా ఇంట్లో తయారు చేసిన ఆహారం తీసుకోవడం మంచిదని 3-6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అభివృద్ధి మైలురాళ్లు వల్ల అవగాహన చేయడం జరిగింది అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన అక్షరాభ్యాసం బాలింతలకు శ్రీమంతాలు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ల చేతుల మీదుగా చేపట్టారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ సిడిపిఓ కే మణెమ్మ సూపర్వైజర్ ఏ భారతి ఏఎన్ఎం పి శిరీష జి అన్నపూర్ణ ఆశా వర్కర్స్ ఏడబ్ల్యూటి ఎస్ హిమగిరి అన్నం లక్ష్మికి కే ప్రసన్న వి ప్రేమలత సిహెచ్ అరుణ ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఓలేపు రమ ఏడబ్ల్యుహెచ్ బి సుజాత తదితరులు పాల్గొన్నారు.

